**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 27 అక్టోబరు, 2022.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం,** ఆఫీసు కార్యదర్శి

**విషయం :** **ఫ్లెక్సీల నిషేధంపై అవుట్ ఆఫ్ హోమ్ అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇండస్ట్రీలోని ఉత్పత్తిదారులతో చర్చించాలని, సముచిత పరిష్కారం కనుగొనేవరకూ నిషేధాన్ని వాయిదా వేయాలని కోరుతూ...**

**అర్యా!**

రాష్ట్ర ప్రభుత్వం నవంబరు 1 నుండి ఫ్లెక్సీల ఉత్పత్తి, వినియోగాలను నిషేధిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. మన దేశంలో సంవత్సరానికి 12 వేల కోట్ల వ్యాపారం అవుట్ ఆఫ్ హోమ్ అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇండస్ట్రీలోనే జరుగుతుంది. ఎటువంటి ప్రత్యామ్నాయ అవకాశాలు చూపకుండా నిషేధం తీసుకువస్తే ఆ రంగంపై ఆధారపడిన ఉత్పత్తి దారులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారు. ప్రభుత్వమే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి.

ఫ్లెక్సీల ఉత్పత్తిదారులందరూ చిన్న తరహా ఉత్పత్తిదారులు. ప్లాస్టిక్ ఫెక్సీల స్థానంలో క్లాత్ బ్యానర్లు ప్రింట్ వేసుకోవడానికి వీలుగా మిషనరీని అప్‌డేట్ చేసుకోడడానికి, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవడానికి ఒక సంవత్సరం గడువు మాత్రమే అడుగుతున్నారు.

ఈ అంశాలన్నీ పరిగణనలోకి తీసుకుని అవుట్ ఆఫ్ హోమ్ అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇండస్ట్రీలో భాగమై ఉన్న ఉత్పత్తిదారులతో, కార్మిక ప్రతినిధులతో చర్చించి ఈ సమస్యకు సముచితమైన పరిష్కారాన్ని కనుగొనాలని కోరుతున్నాను. అంతవరకు నిషేధాన్ని వాయిదా వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి